విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



నెల్లూరు జిల్లాకు ముగ్గురు అధికారులు..

ఇద్దరు ఐఏఎస్‌లు, ఒకరు ఐపీఎస్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఇటీవల జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలలో భాగంగా నెల్లూరు జిల్లాకు కలెక్టర్, ఒక్కసారి జిల్లాలోని ముగ్గురు ఉన్నతాధికారులు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టరుగా ఉన్న కెవిఎస్ చక్రధర్ బాబు ను బదిలీ చేసి ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణను నియమించారు. జిల్లా ఎస్పి విజయరావును బదిలి చేసి ఆయన స్థానంలో తారకేశ్వర్ రెడ్డి ని నియమిం చారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరితను బదిలీ చేసి ఆమె స్థానంలో కొత్త కమిషనర్ గా వికాస్ మరాత్ నియమించారు. కేవలం ఈ బదిలీలే కాకుండా జిల్లాలోని పలువురు జిల్లా ఉన్నతాధికారుల బదిలీల కూడా దాదాపు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ముందస్తుగా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్, ఎస్పీగా నేడో, రేపో బాధ్యతలు స్వీకరించనున్న ముగ్గరు రానున్నది ఎన్నికల కాలం..సామర్థ్యానికి పరీక్షా కాలం కానుంది. జిల్లాకు వస్తున్న కలెక్టర్ ఇప్పటికే చిత్తూరులో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. కమిషనర్ గా వస్తున్న అధికారి ప్రస్తుతం సచివాలయ విభాగంలో విధులు నిర్వహించారు. ఐఏఎస్ శిక్షణ పూర్తి అయిన తరువాత కమిషనర్ గా రెండవ పోస్టింగా సమాచారం మున్సిపల్ చట్టాలపై అవగాహన తెచ్చుకోవడానికి సమయం పట్టే అవకాశం.. ఓ వైపు రాజకీయ పరమైన తీవ్ర ఒత్తిళ్లు, మరోవైపు గందరగోళంగా కార్పొరేషన్ వ్యవహారాలు..ఇవి చక్కదిద్దే సమయానికి ఎన్నికలు వచ్చే అవకాశం. అయితే ఎస్పీగా వస్తున్న అధికారికి నెల్లూరు జిల్లాతో పూర్వ సంబంధం ఉంది. గతంలో జిల్లాలో ఆయన డిఎస్పీగా పని చేశారు.

జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

మాల కొండదేవస్థానంను దర్శించుకున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారి కె.బి.శ్రీనివాస రావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గౌరీ శంకర్, నరసింహ చార్యులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నామని 2024సంవత్సరం ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. వలేటివారిపాలెం ఎస్ ఐ సుదర్శన్ యాదవ్, దేవస్థాన సిబ్బంది కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాల కొండదేవ స్థానంను దర్శించుకున్న కలెక్టర్, సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ను నెల్లూరు కలెక్టర్ చక్రధర్ బాబు, కుటుంబ సభ్యులు కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, శనివారం స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారి కె.బి.శ్రీనివాసరావు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకున్న వారికి వేద పండితులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయంలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి , దేవస్థానం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు, ఎస్ఐ సుదర్శన్ యాదవ్ ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ఇరుపని నారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలకు సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వం లక్ష్యం

- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలం చింతోపు గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదనే దురుద్దేశంతో కొంతమంది కోర్టుల్లో కేసులు వేశారని, వీటన్నింటిని అధిగమించి త్వరలోనే పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం చింతోపు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందాయో, లేదో తెలుసు కోవడం, సాంకేతిక కారణాలతో ఎవరికైనా పథకాలు అందకపోతే అందించడం, గ్రామాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతు న్నామన్నారు. ఈ గ్రామంలో ఒక రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయిందని, వెంటనే పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. పేదలకు ఇళ్ల స్థలాలను కూడా పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు చేపడు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గోనుపల్లి పాఠశాలను సందర్శించిన ఆర్‌జెడి, విద్యా సంచాలకులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండలం లోని గోనుపల్లి గ్రామ ములోని జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలను శనివారం ఉదయం 11-15 గంటలకు ఆర్జేడీ, గుం టూరు, ప్రాంతీయ విద్యా సంచాలకులు, సుబ్బారావు ఆకస్మికంగా సందర్శించారు. ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పుస్తకాలు పంపిణీ, వారిని వందశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లి దండ్రులకు , ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరును తీసుకుని రావాలని చిన్నారులను ఆశీర్వదించారని ప్రధానోపాధ్యాయులు ఆచార్య నాగేం ద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాపూరు మండల విద్యాశాఖ అధికారి గుండవోలు శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మీకు చాలా విద్యా అవకాశాలు, మౌలిక వసతులు, అదనంగా గదులు కల్పించామని, మీరు బాధ్యతా యుతంగా చదివి మండలప్రథమస్థాయిలో ఉండా లని కోరారు. అనంతరం రాపూరు మండల వ్యవ సాయ కమిటీ సలహా మండలి అధ్యక్షులు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచెలకోన ఆలయం ట్రస్టు కమిటీ మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి విద్యా ర్థుల కు తగు సూచనలను ఇస్తూ గోనుపల్లి పాఠ శాల ఉన్నత విద్యా ప్రమాణాలను పాటిస్తూ ముం దుకు వెళుతున్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో బాగా చదివి మంచి నైతికత తో అభివృద్ధి పథాన కొనసాగాలని విద్యార్థులను రవీంద్రారెడ్డి కోరా రు. ప్రధానోపాధ్యా యులు ఆచార్య నాగేంద్ర కుమార్ మాట్లాడు తూ విద్యార్థులు మంచి ఫలితా లు సాధించి గోనుపల్లి గ్రామ కీర్తి ప్రతిష్టను జిల్లా స్థాయిలో నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేంద్ర, శ్రీనువాసులు, పరంధామయ్య , ప్రసాద్ ,రాజేశ్వరి, భాగ్యలక్ష్మి (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత), కుమారి విజయ , వాచ్‌మెన్ నరసింహులు, డా. ప్రసన్నకుమార్, (సిఆర్ పి గుండవోలు పాఠశాలల సముదాయం) పాల్గొన్నారు.

శ్రీ పెనుశిల లక్ష్మినరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూ రు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోనలోస్వయం భువు గా వేలసి భక్తుల ఆరాధ్య దైవంగా వేలుగోందు తున్న శ్రీ పెనుశిల లక్ష్మినరసిం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్ష త్రం సందర్భంగా శనివారం ఉ దయం 4గంటలకు మూల మూర్తికి అభిషేకం, చందనా లంకారం ప్రత్యేక పుష్పల క్కరణలో స్వా మివారిని భక్తులు ద ర్శించు కో న్నారు తదుపరి నృసింహహెూ మం, కళ్యాణోత్సవం,సాయంత్రం బంగారు గరుడ సేవ, ఆ స్థానం కార్యక్రమాలు ప్రధాన అర్చకు లు సీతారామయ్య స్వామి, పెం చల పెంచలయ్య స్వామి, అర్చ కులు శశిస్వామి, నాగరా జు స్వామి,త్రినాథ్ స్వా మి,వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వామి,సా యి స్వామి, వర్ధన్ స్వామి తదితర అర్చకుల వెదమంత్రల నడుమ నిర్వహించారు. సాయంత్రం బంగారు గరు డ సేవ,అంగ రంగ వైభ వం గా స్వామి వారి నక్షత్రం స్వాతి నక్షత్ర వేడుకలను ఆలయఅస్టింట్ కమీష నర్, కార్యనిర్వ హణ అధికారి జనార్ధన రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అదికారులు, సిబ్బంది లక్ష్మీ నారాయణ, సారధి, పెంచలస్వామి, పెంచల రెడ్డి, కళ్యాణ్, నారాయణ, అధికారులు, సిబ్బందితో నిర్వహించారు.

పేద పిల్లలను సంరక్షించడం అభినందనీయం

- రెడ్ క్రాస్ కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవి కుమార్

విశాలాంధ్ర - కావలి : పేద పిల్లలను సంర క్షించడం అభినందనీయ మని రెడ్ క్రాస్ కన్వీనర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ బెజవాడ రవి కుమార్ తెలిపారు. శనివారం పట్ట ణం లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న 22 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, పోస్ట్ ఆఫీస్‌లో ప్రతి నెల రూ.1000 జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రవికుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు ఎం అజిత్ బాబు, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎస్ ప్రసాద్ రావు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరూ లేదా ఒకరు లేని పిల్లల సంరక్షణకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలను సేకరించి వారి సంర క్షకులు వద్దనే ఉంచి వారి జీవనం కోసం ప్రతి నెలా నిత్యావసరాలు అంద జేయడమే కాకుండా వారికి విద్య పరంగా ప్రతి రోజు సాయంత్రం సంస్థ కార్యా లయంలో ట్యూషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య సేవలు కూడా అందజేస్తూ ఉన్నామని తెలియజేశారు. యమ్.అజిత్ బాబు, యమ్ వి యస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ పేద పిల్లలను సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్-రాధ, డాక్టర్ పద్మజ, యమ్. నితిన్ కుమార్ - నిఖిల, సామ్ టీ సదాప్స్- అముద సదాప్స్, బెజవాడ.ప్రకాష్- శకుంతల, డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి, పాదర్తి వెంకటేశ్వర్లు -ప్రమీల, కొత్త సంజనా క్రిష్ణ,, కానూళ్ళ రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాడాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవి లత, పి.శ్రీజనిత్ లకు సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడని చెప్పారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: స్థానిక పాస్టర్స్ అసోసి యేషన్ స్విఫ్ట్ టీమ్ పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పు ర స్కరించుకొని శనివా రం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి నమస్కార్ హోటల్ వరకు వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. కావలి పట్టణ, గ్రామ క్రిస్టియన్ నాయకులు, సంఘ కాపరులు, క్రిస్టియన్ యువత దాదాపు 500 మందితో ఈ ర్యాలీ నిర్వహించారు. యేసు సర్వ మానవాళికి పాప విమోచన నిమిత్తం శిలువలో మరణించి, తిరిగి లేచిన వార్తను రన్ ఫర్ జీసస్ ర్యాలీ ద్వారా తెలిపారని ర్యాలీ కో ఆర్డినేటర్ బ్రదర్ పాడేటి థామస్ తెలిపారు. ఈ ర్యాలీ లో స్థానిక శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ పాల్గొని క్రిస్టియన్ నాయకులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపి తమ సంఘీభావం తెలిపారు. క్రిస్టియన్ నాయకులు పాస్టర్స్ ప్రెసిడెంట్ ఎ.ఏసుబాబు, జీసస్ షాలోమ్ మినిస్ట్రీస్ అధ్యక్షులు ఎ తిమోతి, పీటర్ పాల్ చర్చి పాస్టర్ బి జోసఫ్, స్థానిక పాస్టర్స్ ఇ. జయ పాల్, వై.టి.రవి, పియల్ ప్రభుదాస్, జీవన్, నవీన్, జెర్మియా, గిద్యోను, శామ్యూల్, యోహా ను, క్రిస్టియన్ యువ నాయకులు, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని జయహెూ జీసస్ అంటూ నినాదాలతో కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించారాని తెలిపారు.

ఇస్కపల్లి మెరైన్ పోలీస్ స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రుతం

- పెద్ద ఎత్తున మెరైన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న మత్స్యకారులు
- మెరైన్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు
- తమిళనాడు జాలర్లు తమపై దాడి చేస్తుంటే మీరేం చేస్తున్నారు?
- మెరైన్ ఎస్ఐ నాయబ్ రసూల్‌ను నిలదీసిన మత్స్యకారులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తమిళనాడు జాలర్లు నుండి రక్షణ కల్పించాలంటూ అల్లూరు మెరైన్ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. మెరైన్ పోలీస్ స్టేషన్ మా గ్రామానికి అవసరం లేదంటూ నినాదాలు చేశారు. ఉదయం నుంచి ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి తమను పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు జాలర్లు దాడి చేస్తున్నా పట్టించుకోరా...? అని పోలీసుల తీరుపై మత్స్యకారులు మండిపడ్డారు. రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. అల్లూరు మెరైన్ పోలీస్ స్టేషన్ ముట్టడించారు.

దళిత.. గిరిజన.. బలహీన వర్గాల పై దాడులకు నిరసనగా ఉద్యమం

- రౌండ్ టేబుల్ సమావేశంలో నాంది

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: స్థానిక సిపిఐ కార్యాలయంలో నేడు సమాజంలో నిరంతరం దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమానికి నాంది పలుకుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా సంఘాల నాయకులు బి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని ఇతరులను ఉద్యమించాల్సిన ఆయా వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల్లో ప్రతినిధులుగా ఉండటంతో వారిని బోనులో కట్టివేశారని ఎప్పటికైనా వారు ఆ బోను నుంచి బయటికి వచ్చి తమ సామాజిక వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడే సమయం ఉందని అన్నారు ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ ఇటీవలే సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందని ప్రస్తుతం మన రాష్ట్రంలో నిరంతరం దళిత గిరిజన వర్గాలపై దాడులు జరగటం ఆయా వర్గాలను హత్య చేసి యదేచుగా వారి పిల్లలకే పంపటం దారణమని అన్నారు ఈ విధంగా నిత్యం డాక్టర్ సుధాకర్ నుండి ఇతర జిల్లాల్లో జరిగిన దాడులను అరికట్టాలంటే ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు సిపిఎం నాయకులు కుమార్ మాట్లాడుతూ ఉద్యమాల తోనే బలహీన వర్గాల ప్రజలు హక్కులు పరిరక్షించుకోబడతాయని ఆ దిశగా ప్రజలను ఉద్యమ బాట వైపు పయనింపజేయాలని ఎల్లవేళలా ఇలాంటి ఉద్యమాలకు సిపిఎం మద్దతు ఉంటుందని అన్నారు టిడిపి నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి గోశిపాతల మోషే మాట్లాడుతూ టిడిపి నిరంతరం ఇలాంటి దారులను ఖండిస్తుందని కావలి పట్టణంలో వైసీపీ నాయకుల అరాచకం వల్ల ఆత్మహత్య చేసుకున్న దళిత వర్గానికి అండగా నిలబడి వారి అప్పులను పార్టీ అధినేత తీర్చారని అన్నారు అదేవిధంగా ఉదయగిరి నారాయణ కు న్యాయం జరిగే వరకు ఉద్యమం చేశామని ప్రస్తావించారు ఇలాంటి పోరాటానికి టిడిపి ఎల్ల వేళలా మద్దతు ఇస్తుందని అన్నారు ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింగ్ రావు దేవదాస్ మాదిగలు మాట్లా డుతూ మొదటి నుంచి ఎక్కడ దళిత గిరిజన భోజన మైనార్టీలకు అన్యాయం జరిగితే మందకృష్ణ మాదిగ ముందుం టున్నారని అన్నారు. సుధాకర్ అంశంలో కడపలో అత్యం త అంశంలో ఎమ్మార్పీఎస్ ముం దుండి ఉద్యమించి న్యాయం జరిగే వరకూ పోరాడిందని అన్నారు. ఇలాంటి ఉద్యమాలకు ఎల్లవేళలా ఎంఆర్పిఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ఈ ప్రభుత్వాల తీరు వలన కార్మికులు నష్టపోతున్నారని అదేవిధంగా దళిత గిరిజన భోజనా లకు తీరని నష్టం జరుగుతుందని ఈ నష్టాన్ని ఐక్య ఉద్య మాలతోనే నివారించవచ్చునని ఏఐటీయుసి సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యంగా దళితులకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతరబోయిన ఇతర ప్రజా సంఘాలు, పార్టీల ప్రతినిధులు ఉప్పుటూరి మాధవరావు, దుర్గాప్రసాద్, రామారావు, సుభాన్ మాల్యాద్రి రాము రఫీ రత్తయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి జ్యోతుల ఉత్సవాలు

- 55 సంవత్సరాల తర్వాత అమ్మవారి ఉత్సవాలు
- భక్తిశ్రద్ధలతో పూజలు-భారీ విద్యుత్ అలంకరణలు
- జనసముద్రంగా మారిన కావలి ఎడవల్లి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి బీసీ కాలనీ కొత్తూరు లో వెలసివున్న శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలో భక్తి పరవశంతో ప్రజలు పూజలు నిర్వహించారు. 55 సంవత్సరాల క్రితం గ్రామంలో ముకుమ్మడిగా జ్యోతుల ఉత్సవాలు జరిగాయి. అనేక కారణాలవల్ల తర్వాత ఉత్సవాలు నిర్వహించ లేకపోయారు. ప్రస్తుతం మళ్ళీ అమ్మవారి జ్యోతుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన తొగట వీర క్షత్రియులు, చేనేతలు వేలాదిగా కావాలి ఎడవల్లి గ్రామానికి తరలి వెళ్లారు. ఉత్సవాల్లో పాల్గొన్నారు. తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ముప్పూరి ఆదిలక్ష్మి గ్రామానికి చెందినవారు ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కొత్తూరులో విద్యుత్ దీపాలంకరణ కనువిందు చేసింది.

పోలీసు శాఖకు, మీడియా మిత్రులకు ప్రత్యేక కృత్ఞతలు

- 35 నియోజక వర్గాల ఆత్మీయ అతిథులకు ధన్యవాదాలు
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని వేణుగోపా ల స్వామి కళాశాల ప్రాంగణంలో నిర్వ హిం చిన 35 నియోజక వర్గాల జోన్ 4 సమావేశానికి విచ్చేసి, సమావేశాన్ని విజయ వంతం చేసిన జాతీయ కమిటీ సభ్యులకు మాజీ మంత్రులకు, శాసన సభ్యులకు, నియోజకవర్గ ఇన్చార్జిలకు, 35 నియోజక వర్గాల ఆత్మీయ అతిథులకు , నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ ధన్యవాదాలు తెలిపారు. జోన్ 4 సమావేశానికి తమ సహకారం అందించిన పోలీసు శాఖ అధికారులకు, యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారని తెలిపారు. సభ కార్యక్రమాలను కవర్ చేసి, ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే రోజులు పోయాయని' టిడిపి సమీక్షా సమావేశంలో అధినాయకులు చంద్రబాబు నాయుడు అన్నారని, కార్యకర్తలు భయం వీడి వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యమేలుతున్న గంజాయి గన్ కల్చర్, తదితర మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారని, ఇందుకు కార్యకర్తలు కృషి చేయాలని రచ్చబండ కార్యక్రమం ద్వారా డోర్ టు డోర్ తిరిగి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు పిలుపునిచ్చారని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల ఉజ్వల భవితకు పెట్టుబడి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- అభివృద్ధి ప్రదాతకు మరోమారు అవకాశమివ్వండి
- ఏఎస్ పేటలో వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉజ్వల భవితకు పెట్టుబడి లాంటిదని, ఆయన అందిస్తున్న ఆర్థిక సహకారంతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్ పేట మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా సంబరా ల్లో భాగంగా పొదుపు మహిళలకు 3వ విడత ఆసరా జమ చేసిన నమూనా చెక్ ను ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి అందచేశారు. తొలుత ఏఎస్ పేటకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అందరిని పేరుపేరున పలకరిస్తూ ఎమ్మెల్యే సభా స్థలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పొదుపు మహిళలు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని అన్నారు. తాను 10 నెలలుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఈ విషయం స్వయంగా తెలుసుకుంటున్నాని అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఓ బృహత్తర కార్యక్రమమని, సంక్షేమ పథకాలను అందచేస్తూనే ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల గుర్తింపు అన్ని ఈ కార్యక్రమం ద్వారా జరుగుతున్నాయని వివరించారు. తమ కుటుం బంలో తమ తాత మునిసిఫ్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో తన తండ్రి, నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి చదువుకునేందుకు అనేక ఇబ్బందులు పడ్డారని, చదువుకోవడానికి వెళ్లేందుకు కిలోమీటర్ల మేర వెళ్లేవారని, అయినా పట్టుదలతో చదివి అందరికి ప్రస్తుతం ఉన్నతస్థాయిలో చూసుకుం టున్నారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి విద్య, వైద్యం, వ్యవసాయం పట్ల ప్రోత్సహిస్తున్నారని, ప్రతి ఒక్కరిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా తన బాధ్యతగా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరోమారు ప్రజలంతా కలసి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

సిద్దవరంలో 'జగనన్న నువ్వే మా భవిష్యత్'

ముఖ్య అతిథిగా మాజీ ఎంఎంసి చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల పరిధిలోని సిద్దవరం గ్రామ పంచాయతీ సచివాల య పరిధిలో జరిగిన 'జగనన్న నువ్వే మా భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగన్ కిట్ల పంపిణీకి ముఖ్య అతిథులుగా మండల స్థానికులు సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యులు, మాజీ ఎఎంసి చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, మండల జెసిఎస్ ఇన్‌చార్జీ డి.ఎల్ నారాయణ రెడ్డి, మండల నాయకులు దుగ్గిరెడి నరసింహారెడ్డి, బోద్దు మధుసూదన్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కలపాటి మధుసూదన రెడ్డి, మాజీ సర్పంచ్ కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి, ఏటూరి రమణా రెడ్డి పాల్గొని జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలోమా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీచేసి, ఇంటింటికీ వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించి, ఇంటి యజమాని కోరిక మేరక జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టిక్కర్సను, అంటించి, 82960 82960 అనే నంబర్ కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు హరినాథ్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఏటూరు రాధాకృష్ణ రెడ్డి, మూరంరెడ్డి రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు గుమ్మా బాలకృష్ణయ్య, మాతంగి వెంక టేశ్వర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు మద్దూరు వేణు, గుమ్మా అశోక్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా కో-కన్వీనర్ గుమ్మా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు కోదండరామా పురం లోని వెలసిన సీతారామాంజనేయ ఆలయంలో అర్చకులు హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో సాయి కుమార్ శర్మ , మనోజ్ కుమార్ శర్మ, శశికుమార్, సీతా రాముల కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు వితరణ చేశారు. భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎంపీటీసీ దంపతులు దువ్వూరు సుధాకర్ రెడ్డి, రాజేశ్వరమ్మ, ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మడమనూరు కి చెందిన ప్రముఖ నర్తకి కందల సుస్మిత ప్రదర్శించిన భరతనాట్యం అందరినీ ఆకట్టుకుంది.

21 పంచాయతీలలో 'జగనన్నే మా భవిష్యత్'

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో బాగంగా వలేటివారిపాలెం మండలంలో 21పంచాయతీ లలో సర్పంచ్ లు, వైసీపీ నాయకులు సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో రొండవ రోజు విజయవంతంగా కొనసాగింది. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలంలోని అమ్మపాలెం పంచా యతీలోని అమ్మపాలెం, బంగారక్కపాలెం లో సర్పంచ్ చెన్నైబోయిన ఓబులుకొండయ్య, సచివాలయ కన్వీనర్ వరికూటి సంజీవి రెడ్డి, పాఠశాల చైర్మన్ కేసంరెడ్డి నరేద్ర రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందిన లబ్ధిదారు లతో , ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్లను ప్రజలకు అందించి వచ్చే ఎన్నికల్లో జగనన్ననే ముఖ్యమంత్రి గా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వలంటీర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు 46వ డివిజన్లో మాజీ మంత్రి నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డివిజన్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు. అందులో భాగంగా రేవూరు వారి వీధి ఆచార్ వీధి ఇంటి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తున్న పథకాలు అన్నిటినీ వివరించి సంక్షేమ పథకాలు అందుతున్నాయో? లేదో ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. మాట నిలబెట్టుకునే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసీపీ నాయకులు గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని మేదరమెట్ల పాలెం గ్రామంలో రెండవ రోజు శనివారం మా నమ్మకం మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమం విజయ వంతంగా కొన సాగింది. ఈ సందర్భంగా మేదరమెట్ల పాలెం గ్రామ పంచాయతీలో జరిగిన జగనే మా నమ్మకం కార్య క్రమంలో మేదరమెట్ల పాలెం గ్రామ వైసీపీ నాయకులు , గ్రామ గృహ సారథులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, గ్రామ వాలంటీర్లు ప్రతినివాసానికి వెళ్లి ప్రభుత్వం ముఖ్యమంత్రి అందిస్తున్న అండదండలు ఆయా కుటుంబాలకు చేస్తున్న ప్రయోజనాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఇదే సందర్భంలో గృహాలకు స్టిక్కర్లు అంటించారు.

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు విజయ వంతంగా సాగుతున్నాయి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రూరల్ నియోజక వర్గంలోని 20వ డివిజన్ 20/1 సచివాలయం పరిధిలో ఇస్కాన్ సిటీ, ఎర్రకోనేటి మిట్ట ఎస్.టి.కాలనీ లో జగనన్నే మా భవిష్యత్తుమా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల తీరుపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారున. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలందరూ ఈ సందర్భంగా ప్రశంసలు జల్లు కురిపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాము అందరం మద్దతుగా ఉన్నామని తెలియజేస్తూ స్థానిక ప్రజలు పోటీపడి మరి స్వచ్ఛందంగా 82960 82960 మిస్డ్ కాల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రావు శ్రీనివాస రావు, సచివాలయ కన్వీనర్లు, నరసింహ రెడ్డి రమాదేవి, రమేష్ రెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గౌదుసు సరలమ్మ, చిన్నా, గృహ సారథులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రవ్యా ప్తంగా ఒక యజ్ఞంలా ప్రభుత్వం చే పడుతున్న మా నమ్మకం ను వల్లే జగన్ మాభవిషత్తు నువ్వే జగనన్న కార్యక్రమం రాపూరు మండలం లోని గోను పల్లిపంచా యతీ పరిధిలోని గోనుపల్లిలో శనివారం వైసిపి సీనియర్ నాయకులు, స్థానికులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మా జీ చైర్మన్, రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో , గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి ఆధ్వర్యాన తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకకటగిరి నియోజక వర్గ సమన్వయ కర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి అదేశాలతో జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీచేసి ఇంటింటికి వెళ్లి జగ న్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించి, ఇంటి యజమాని కోరిక మేర కు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టికర్స్ ను అంటించి 8296082960 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వాలంటీర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: మానమ్మకం నువ్వే జగన్ మాభవిషత్తు నువ్వే జగనన్న కార్యక్రమం లో రాపూరు మేజర్ గ్రామ పంచాయతీ బిట్-1 సచివాలయ పరిధిలోని తూర్పు అగ్రర్తకట్టలో శనివారం, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమ న్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఎంఎల్‌సి మేరిగ మురళీ ధర్, పా౦ కన్ను సోదరులు ఆదేశాల మేరకు రాపూరు బిట్-1 సచివాలయ కన్వీనర్లు మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య, రాపూరు మండల షాది మంజిల్ చైర్మన్ గౌస్ పీర్, మండల నాయకులు ఏటూరు మొరళీ రెడ్డి, ఉప సర్పంచ్ చిన్న మస్తాన్, ఈద్గా(ప్రార్ధన మందిరం), చెర్మన్ బాబు(కోకిల) మండల నాయకులతో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా మా నమ్మకం నువ్వే జగన్ కిట్ల పంపిణీ అనంతరం డోర్ టూ డోర్ తిరిగి ఇంటి యజమా ని అనుమతి మేరకు డోర్ స్టిక్కర్లు, మొబైల్ స్టిక్కర్లు అంటించి ,82960 82960 నెంబర్ కు కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో భక్షు, గ్రామ వాలంటీర్లు, గృహసారదులు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పదవ తరగతి పరీక్షలు: డిఆర్‌వో

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పదవ తరగతి పరీక్షలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా కట్టుది ట్టంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కొడవలూరు మండలం లోని యల్లాయపాలెం, గండవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో, కోవూరు జడ్పి ఉన్నత పాఠశాలలో, బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని లేబాలలో గల సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో, బుచ్చిరెడ్డిపాలెంలోని డి.ఎల్.ఎన్. ఆర్ జడ్పి ఉన్నత పాఠశాలలో, శ్రీ వివేకానంద హై స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించా లని ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి, అధికారులకు సూచించారు.

జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించా: జడ్పిటీసీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రప్రజలు సుబిక్షంగా ఉండాలని మాలకొండ మాల్యాద్రి లక్ష్మినరసింహ స్వామిని ప్రార్థించానని జడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. శనివారం ఆమె లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని ఆయన శాశ్వత ముఖ్యమంత్రి గా ఉండాలని, మాలకొండ లక్ష్మీనసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రప్రజలపై ఉండాలని స్వామి వారిని ప్రార్ధించానని తెలిపారు. స్వామి దర్శనం అనంతరం ప్రతి శనివారం స్వామి సన్నిధిలో జరిగే అన్నదానంలో భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మీనర సింహ స్వామి పుణ్యక్షేత్రంలో భక్తులకు సేవలందించడం ఎంతో తృప్తిని ఇస్తుందని ఈ సందర్భంగా జడ్పిటీసీ ఇంటూరి భారతి పేర్కొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తును విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర వైసీపీ ఆదేశాలతో 20 రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మాన్ని విజయవంతం చేద్దామని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నా రు. శనివారం ఆత్మకూరులోని మేకపాటి కా ర్యా లయంలో పట్టణ వైసీపీ నాయకులు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వారికి కేటాయించిన గృహాలకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ప్రజల నుండి గత పాలన కంటే ప్రస్తుత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఎలా జరిగిందనే వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచిం చారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుతం జగనన్న పాలనలో వారి కుటుంబాలకు మంచి జరిగిందా లేదా, ప్రతి కుటుంబానికి పింఛన్, అమ్మఒడి, ఆసరా చేయూత వంటి పథకాలను నేరుగా అకౌంట్లలో జమ చేయడంపై స్పందన, సంక్షేమ అభివృద్ధి పథకాలను కొనసాగించాలా? వద్దా, జగనన్న పాలనలో అమలవుతున్న ఈ సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగించడానికి నమ్మకం ఉంచి మద్దత ఇస్తారా? అనే అంశాలను తప్పకుండా తెలుసుకోవాలన్నారు. 20 రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల మద్దతు ఎలా ఉందో తుది నివేదికలను తెలియచేయాలని, అందరూ సమిష్టి భాగస్వామ్యంతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

ఇంటింటికి జగనన్న నువ్వే మా భవిష్యత్

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రవ్యాప్తంగా ఒక యజ్ఞం లా ప్రభుత్వంచే పడుతున్న మా నమ్మకం ను వ్వే జగన్ మాభవిషత్తు నువ్వే జగనన్న కార్యక్రమం రాపూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో శనివా రం రాపూరు మండల వైసిపి ప్రముఖులు సుదీ ర్ఘ రాజకీయ కుటుంబసభ్యులు అయిన జిల్లా వైసిపి నాయకులు పాపకన్ను దయాక ర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో స్థా నికులు వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి ల ఆధ్వర్యాన తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురు మల్లి రాంకు మార్ రెడ్డి అదేశాలతో జగనన్న నువ్వే మాభవిషత్ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కీట్ల ను పంపిణీ చేసి ఇంటింటికి వెళ్లి జగ న్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించి, ఇంటి యజమాని కోరిక మేర కు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టికర్సను అంటించి 829 6082960 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వాలంటీర్లు, గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి జగ నన్న నువ్వే మా భవిషత్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రవ్యాప్తంగా ఒక యజ్ఞంలా ప్రభుత్వం చేపడుతున్న మానమ్మకం నువ్వే జగన్, మాభవిషత్తు నువ్వే జగనన్న కార్యక్రమం రాపూ రు మం డలం రాంకూ ర్ గ్రామంలో శనివారం మండల వైసిపినాయ కులు, స్థానికులు దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి ఆద్వర్యాన, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి అదేశాలతో జగనన్న నువ్వేమా భవిషత్ కార్యక్రమం లో భాగం గా ఇంటింటికి వెళ్ళి మా నమ్మ కం నువ్వే జగన్ కీట్ల ను పంపి ణీ చెసి, ఇంటింటికి వెళ్ళి జగ న్మోహన్ రెడ్డి ప్రవేశపె ట్టిన పథ కాలు గురించి వివరించారు. ఇంటి యజమాని కోరిక మేరకు జగన న్న మొబైల్ స్టిక్కర్స్,డోర్ స్టికర్స్ ను అంటించి 829 6082960 అనే నెంబర్ కి మిస్ డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి బాకృష్ణ రెడ్డి, ఇ శివరామి రెడ్డి, దుగ్గిరెడ్డి నర్సారెడ్డి, వాలంటీర్లు, గృహ సారథులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'బిజెపి హటావో.. దేశ్ కి బచావో..' నినాదంతో జరిగే వామ పక్షాల ప్రచార యాత్రను జయప్రదం చేయండి

సీపీఐ, సీపీఎం నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ' బీజేపీ హటావో.. దేశ్‌కి బచావో..' నినాదం తో ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు నిర్వహించే వామ పక్షాల ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక కోటారెడ్డి భవన్‌లో శనివారం సమావేశమైన సీపీఐ, సిపిఎం నాయకులు బి సురేష్ బాబు, ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో దేశంలో ఉన్న బిజెపి యేతర ప్రభుత్వాలపై ఉక్కు పాదం మోపుతూ గవర్నర్ల చే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కదలకుండా అనేక ఇబ్బందులు కలిగిస్తూ ప్రభుత్వాలు సాఫీగా నడవడంలో సహకరించకుండా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ చట్ట ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీల ప్రకారం రావలసిన నిధులను విడుదల చేయకుండా, పోలవరం ప్రాజెక్టు పనులను ముందుకు కదలనియకుండా రాష్ట్ర అభివృద్ధికి రాజధాని కొరకు వెనుకబడిన జిల్లాల ప్రాంతాల అభివృద్ధి నిధులను విడుదల చేయకుండా మోకాలడ్డుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసే విధానానికి పూనుకుందని ఆయన అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు అమ్మ చూపుతోందని, దేశంలోనే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదాని లాంటి వారికి ఉపయోగపడే విధంగా సముద్ర తీర ప్రాంతాలు పోర్టులు బొగ్గు గనులు ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరూ గత రెండు సంవత్సరాలుగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాడుతుంటే ఏమాత్రం వెనుకకు తగ్గని కేంద్రం ప్రైవేటీకరణ వైపు ముందుకు అడుగులు వేస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ధరలు మొత్తం తగ్గిస్తానని నల్లధనాన్ని వెనుకకు తీసుకొస్తానని రైతాంగానికి రెట్టింపు ఆదాయం చేస్తానని సంవత్సరానికి 2 కోట్ల

ఉద్యోగాలు ఇస్తానని, ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మాటలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. దేశం మొత్తం ప్రజానీకం అధిక ధరాభారాలతో అల్లాడిపోతున్నారని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి తమాషా చూస్తున్నారని ఆయన విమర్శించారు. సీపీఐ నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న టిడ్కో గృహాలను లబ్దిదారులకు పంపిణీ చేయలేదని, జగనన్న కాలనీల పేరుతో ఏ ఒక్క పేదవారికి ప్రభుత్వ పరంగా ఇల్లు కట్టి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన తాండవిస్తోందని ఎదిరించిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ అక్రమ కేసులపై నిర్బంధాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు జరిగే వామపక్షాల ప్రజా చైతన్య యాత్రలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి వెంకటరావు పాల్గొన్నారు.

రెండవ రోజూ 'జగనన్నే మా భవిష్యత్'

విశాలాంధ్ర - కలువాయి: సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగా ప్రవే శ పెట్టిన జగ నన్నే మా నమ్మకం కార్యక్రమంలోభాగం గా రెండవ రోజు కలువాయి మండలం చిన్న గోపవరం గ్రామ పంచాయతీ లలితనగర్ గ్రామంలో నిర్వహించారు. కలువాయి జడ్పిటిసి బులగా కుల అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పంగా పెంచల నర్సారెడ్డి, సర్పంచ్ ఓబులమ్మ, వైసీపీ నాయకులు మూలి నర్సారెడ్డి, బోయిల్లా వెంకట రత్నారెడ్డి, వీరం రెడ్డి కొండ రెడ్డి, వైసీపీ సీని యర్ నాయకులు బాలిరెడ్డి రామిరెడ్డి , వాలంటీర్లు గృహ సారథు లు, అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఇస్తున్న పథకాల గురించి వివరించారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విర జిల్లు తున్నాయని జెడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. శనివారం మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో రొండవ రోజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో భాగంగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, సచివాలయ కన్వీనర్ నలమోతు చంద్రమౌళి వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి మా నమ్మకం నువ్వే జగన్ కీట్లను పంపిణీ చేసి ఇంటింటికి వెళ్ళి జగ న్మోహన్ రెడ్డి ప్రవేశపె ట్టిన పథకాలు గురించి వివరిం చి, ఇంటి యజమాని కోరిక మేరకు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టికర్సను అంటించి 829 6082960 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటిలో ఎంత లబ్ది చేకూరిందో వివరించి సందర్శించిన ఇళ్లల్లోని ప్రజలతో మమేకమై జగనన్నే మా భవిష్యత్ పుస్తకంలో నమోదుచేయాలని అన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రజలకోసం ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రా మ వైఎస్ ఆర్ సిపి నాయకులు కొల్లారి లక్ష్మీనరసింహం గృహసారథులు, వలంటీర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సహాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నిధులు జలదంకి మండ లం క్రిష్టపాడు గ్రామం కిడ్నీ సమస్య తో బాధప డుతున్న గనిది మాల్యాద్రికి 10వేల రూపా యలు తక్షణ ఆర్థిక సహా యంగా అందించారు. అనంతరం అదే గ్రామంలో వెన్నెముక సమస్య తో బాధపడుతున్న ద్రోణాదుల వెంకటేశ్వర్లుకు 10 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు. అదే గ్రామంలో భర్త చనిపోయి 9నెలలు అయినా ప్రభుత్వ పింఛన్‌కు నోచుకోని, అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న నిరుపేద వృద్ధురాలు షేక్ ఖాజాబీకి 10 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో మతి స్థిమితం లేక అనారోగ్య సమస్యతో బాధపడుతున్న రాచగిరి శివకుమార్ కు 10 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తలపల మాల్యాద్రికి 10 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, జలదంకి ట్రస్ట్ కోర్డినేటర్ డాక్టర్ మద్దూరి సాయి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు కోనేటి మార్కండేయులు, మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ వాలంటర్ మువ్వా శ్రీహరి,గోసుల సుధాకర్ రెడ్డి, పాలవెల్లి సీతా మహాలక్ష్మమ్మ, తిమ్మిశెట్టి బాలకృష్ణ, పసుపులేటి హరిబాబు, కాకునూరి మాల్యాద్రి, తోట శీనయ్య, డొకా హరినాథ్ రెడ్డి, తదితరులు, గ్రామస్థులు, ఎస్టి కాలనీ వాసులు అనేక మంది పాల్గొన్నారు. జలదంకి మండలం కమ్మవారిపాలెం గ్రామంలో పరిమి శ్రీహరి, నల్లదన్నుల శ్రీనివాసులు కు రెండు నూతన పవర్ స్ప్రేయర్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అందించారు. ఈ గ్రామంలో నిరుపేద రైతులు వారికి అవసరమైనప్పుడు సదరు రైతుల నుండి పవర్ స్ప్రేయర్ తీసుకొని వినియోగించుకోవాలని గ్రామస్థులకు తెలిపారు. ఏ ఏ గ్రామాలలో అవసరమో వారి అభ్యర్ధన మేరకు అక్కడ సచివాలయంలో లేదా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు పవర్ స్ప్రేయర్లు అందిస్తామని కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు కాకర్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిమి శ్రీహరి, నల్లజొన్నల శ్రీనివాసులు, మల్లినేని బాలకృష్ణ, వర్థినేని ముసలయ్య, కరిఆవుల వేణుగోపాల్, మల్లినేని హరికృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోనుపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండ లం లోని గోనుపల్లి గ్రామం లో శనివారం నెల్లూరు జయ భారతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశా మని ముఖ్య అతిథిలుగా రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకు మార్ రెడ్డి పాల్గొన్న మెగా వైద్యశిబిరం లో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్ట ర్ ఓబులేసు, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ రూప్ చరణ్, గురుప్రసాద్,(జయభారతి హాస్పి టల్ జేనరల్ మేనేజర్), బాల సుబ్బారావు, యుగంధర్ విచ్చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు

- ప్రతి పథకాన్ని ఇంటి వద్దకే నేరుగా డోర్ డెలివరీ చేయిస్తున్న సీఎం
- వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కాకాణి

విశాలాంధ్ర - కావలి : ఎన్ని అడ్డంకులు ఎదురైనా, కరోనా వంటి విపత్కర పరిస్థితులు చవిచూసినా, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎక్కడా రాజీపడకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కావలి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత రుణమాఫీ నిధులు పంపిణీ సంబరాల్లో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో కలిసి మంత్రి కాకాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వయం సహాయక మహిళలు వారు ఉపాధి పొందుతున్న పనిముట్లతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజా ప్రతినిధులు పరిశీలించి, వాటి పనితీరు, పొందుతున్న లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మహిళల నుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రతి పథకాన్ని కూడా మహిళలను భాగస్వామ్యం చేస్తూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని, ఈ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని చిరు వ్యాపారాల ద్వారా రాణించి ఆర్థిక పరిపుష్టి సాధిం చాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై తక్కువ వడ్డీకే సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తుందని, మహిళలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. పేదరికం వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదని, ఆ కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తే, వారు ఆర్థిక స్వావలంబన సాధించి సంతోషంగా జీవిస్తారనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైయస్సార్ ఆసరా, చేయూత, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వాహన మిత్ర, ఈబీసీ నేస్తం వంటి అనేక పథకాలను విజయ వంతంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పథకాన్ని కూడా ఇంటి వద్దకే నేరుగా డోర్ డెలివరీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. రాష్ట్రం లోని మహిళలను సొంత అక్కాచెల్లెళ్ళుగా భావిస్తూ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు స్వయం సహాయక సభ్యులకు ఆసరా 3వ విడత నిధులను సీఎం విడుదల చేస్తున్నారన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా, ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నేరుగా మహిళల ఖాతాల్లోనే ఈ నగదును జమ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19200 కోట్లు ఈ పథకానికి ఖర్చు చేస్తుండగా, మూడో విడతలో జిల్లాలోని 34,440 గ్రూపులకు 826 కోట్లు మంజూరు చేసామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుని విభిన్న తరహా జీవనోపాధులు ఎంచుకుని ఆర్థిక సుస్థిరత సాధించాలని మంత్రి మహిళలకు పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, కరోనా వంటి పరిస్థితుల్లో ఈ పథకాలు ప్రజలకు భరోసానిచ్చాయన్నారు. బీసీలకు, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయంగా ముఖ్యమంత్రి ప్రాధాన్యత కల్పించారని, ప్రతిఒక్కరి సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. కావలిని కనక పట్టణంగా అభివృద్ధి చేసేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ మంచి మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఇచ్చిన మాట కట్టుబడి అని హామీలు అమలు చేశారని, వైయస్సార్ ఆసరా మూడో విడత కింద ఒక కావలి పట్టణానికే సుమారు రూ. 8

కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారని, ఇలాంటి చిత్తశుద్ధి గల జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండేందుకు అక్క చెల్లెమ్మలందరూ ఆయనకు ఆశీస్సులు అందజేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తొలుత బాపూజీ విగ్రహానికి పూలమాలు వేసిన ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పొదుపు మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి, కావలికి సంబంధించిన 1148 సంఘాల్లోని 10529 మంది సభ్యులకు వైఎస్ఆర్ ఆసరా 3 వ విడత మొత్తం 8 కోట్ల 67 లక్షల 63 వేల రూపాయల చెక్కును మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీంద్ర, ఆర్డీవో శీనా నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘాల్లోని మహిళలు పాల్గొన్నారు.